# కామారెడ్డికి ఉత్తమ జిల్లాగా పేరు ఉన్న ఎక్సైజ్ శాఖ ఆ పేరుకు మచ్చ తెచ్చిపెట్టింది..!

**– జిల్లాలో గంజాయి, నిషేధిత ఇతర మత్తు పదార్థాలు ఎక్కడపడితే అక్కడ విక్రయాలు జరుగుతున్న సమాచారం తెలిసిన, వైన్సులు, కళ్ళు దుకాణాలు పైనే వారి దృష్టి ఉంటుంది, నెల నెల మామూలు తీసుకుంటూ మామూలుగా ఉంటున్నారు,**



కామారెడ్డి బ్యూరో మార్చ్ 24 వాయిస్ టుడే: కామారెడ్డి నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు చెందిన 2014 బ్యాచ్ కు చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ రమేష్ కూడబెట్టిన రూ.23 కోట్ల ఆస్తులను మాదక ద్రవ్యాల నిరోదక చట్టం (ఎన్డీపీఎస్) కింద తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో (టీఎస్ న్యాబ్) అధికారులు జప్తు చేశారు. ఈ మేరకు ఈనెల 20న ఉత్తర్వులు జారీ చేశారు. కామారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న రమేష్ రంగారెడ్డి జిల్లా శాబాద్ కు చెందిన గుండమల్ల వెంకటయ్యలు రెండు కిలోల అల్ప్రోజోలం అమ్ముతుండగా గతేడాది డిసెంబర్ 25న టీఎస్ న్యాబ్ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వీరిద్దరు కృత్రిమ కల్లు తయారీలో వినియోగించే నిషేధిత అల్ప్రోజోలం దందాలో రూ.23 కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులను కూడబెట్టినట్లు గుర్తించి వాటిని సీజ్ చేశారు. దాంతో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఎక్సైజ్, సివిల్ పోలీసు శాఖలో కలకలం రేపింది. ఇయ్యానికైనా కయ్యానికైనా సమూహం ఉంటుందన్న సామెతలు మరిచిపోయి, కామారెడ్డి ఎక్సైజ్ అధికారుల పాత్ర కొంచమైనా ఉంటుందని ప్రజా అధికారులు భావిస్తున్నారు, సివిల్ ,ఎక్సైజ్ శాఖల సమన్వయ లేకుండా ఓ సామాన్య కానిస్టేబుల్ 23 కోట్లు అది లెక్కల ప్రకారం( జీరో అయితే మరో ఎంతో) దొంగకు చెప్పే లాభం అన్నట్లు ప్రవర్తిస్తున్న అధికారులు, కోట్లకు పడగలెత్తుతున్న వారిని వదిలి, పొట్టకూటి కోసం విప్ప పువ్వ నాటు సారా తయారు చేస్తున్న వారి వెంట పడి మరి కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తున్నారు. ఎందుకంటే వారు వీరికి నగరాల సమర్పించుకోలేరు కాబట్టి, 23 కోట్లలో అధికారుల వాటా ఫోను 23 కోట్లు జప్తు చేసిన అని ప్రజలు భావిస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో ఆప్కారి శాఖ అవమాన అవమాన పాలు కావడం, అయినప్పటికీ వారి పనితీరు మారకపోవడం, శోచనీయం, తమ పోలీస్ స్టేషన్ లోనే భార్య భర్తలు పనిచేస్తున్న వారి ప్రవర్తనను పట్టించుకోలేకుండా జిల్లా యంత్రాంగం, సీఐ, ఎస్సై పై పలు అనుమానాలు నెలకొన్నాయి, ఆదివారం ఎస్సై విక్రం వాయిస్ టుడే ప్రతిది వివరణ కోవడానికి ప్రయత్నించగా ఫోన్లో అందుబాటులోకి రాలేదు, ఎక్సైజ్ శాఖ కార్యానికి వెళ్ళగా కార్యాలయంలో సైత అందుబాటులోకి రాలేదు. కామారెడ్డి సీఐ విజయ్ కుమార్ ఎస్సై విక్రమ్ లను కామారెడ్డి నుండి తప్పించాలని ప్రజలు భావిస్తున్నారు, జిల్లాలో గంజాయి, నిషేధిత ఇతర మత్తు పదార్థాలు ఎక్కడపడితే అక్కడ జరుగుతున్న సమాచారం తెలిసిన, వైన్సులు, కళ్ళు దుకాణాలు పైని ఉంటుంది, నెల నెల మామూలు తీసుకుంటూ మామూలుగా ఉంటున్నారు, అలా ఉండడం వల్లే కామారెడ్డికి ఉత్తమ జిల్లా గా పేరు ఉన్న ఎక్సైజ్ శాఖ ఆ పేరుకు మచ్చ తెచ్చిపెట్టింది.

## ప్రశాంతంగా హెూలీ పండుగ జరుపుకోవాలి

### మక్తల్ సీఐ చంద్ర శేఖర్





మక్తల్ మార్చ్ 24 వాయిస్ టుడే ప్రతినిధి: హెూలీ పండుగ సందర్భంగా ప్రజలు పోలీసువారి సూచనలు పాటించాలని మక్తల్ సర్కిల్ ప్రజలకు సిఐ చంద్ర శేఖర్ ప్రకటనలో కోరారు. హెూలీ పండుగ అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించరాదని, ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మక్తల్ సర్కిల్ పరిధిలోని ప్రధాన చౌరస్తాలలో పోలీస్ పికెట్స్ , నిరంతరం పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, యువకులు హెూలీ ఆడేటప్పుడు కెమికల్స్ కు సంబంధించిన రసాయన కలర్స్ ను ఉపయోగించరాదని, రసాయనాల వల్ల చర్మవ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా యువకులు హెూలీ ఆడే సమయంలో సంయమనం పాటించాలని, అత్యుత్సాహం ప్రదర్శించరాదని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై రాష్ డ్రైవింగ్ చేయరాదని, ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించరాదని తెలిపారు. ముఖ్యంగా చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని మైనర్ డ్రైవింగ్ చేసే వారినీ పట్టుకొని వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. పోలీస్ సిబ్బంది తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని, మద్యపానం సేవించి వివాహనాలు నడపరాదని సూచించారు. మద్యపానం సేవించి దొరికిన వారి పై కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని సిఐ తెలిపారు.





## స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో హత్నూర మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వరిగుంతం కృష్ణకి డాక్టరేట్ అవార్డు

వాయిస్ టుడే నర్సాపూర్: హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సిటీ కల్చర్ ఆడిటోరియంలో ఇంటర్నేషనల్ అవార్డు స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవోస్ పూర్తి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ పీస్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన డాక్టరేట్ అవార్డు కార్యక్రమంలో అరుదైన గౌరవం స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా సంస్థ వారు వరిగుంతం కృష్ణ కి సోషల్ సర్వీస్ కోటాలో డాక్టరేట్ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హత్నూర మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ స్ఫూర్తి సర్వీస్ సొసైటీ చైర్పర్సన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదగా డాక్టరేట్ తీసుకోవడం అదేవిధంగా నా సోషల్ సర్వీస్ గుర్తించి ఈ అవార్డు ఇవ్వడం చాలా సంతోషమైనదని ఆయన అన్నారు. ఈ డాక్టరేట్ నా జీవితంలో ఎంతో ముఖ్యమైనదని అదేవిధంగా ఇకముందు మరింత ఉత్సాహంగా సమాజ సేవలు చేస్తానని ఆయన తెలిపారు డాక్టర్ ఆకుల రమేష్ కి స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియన్ వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# రైతుకు వెంటనే ఎకరానికి 25 వేల నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలి

**గేట్లు తెరవాల్సింది రాజకీయ పార్టీల కోసం కాదు...రైతు కోసం గేట్లు తెరువు**

**ముఖ్యమంత్రి మా ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడానికి వాళ్లింటికి వెళ్తున్నాడు.**

**రైతులు చచ్చిపోతుంటే మాత్రం పరామర్శించడానికి వెళ్లడం లేదు. ధైర్యం చెప్పడం లేదు.**

**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.**

**సాగునీరు లేక పంటలు నష్టపోతున్న రైతుల కష్టాలు విన్న మాజీ మంత్రి హరీశ్ రావు**



హైదరాబాద్: జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పల మండలం చింతాబాయి తండాలో మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. కాలువల్లో నీళ్లు రాక బోర్లకు నీళ్లు అందడం లేదని, పంటలు ఎండిపోతున్నాయని రైతులు హరీశ్ రావు తో ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు లేక ఎండిపోయిన పంటలను చూపి కన్నీళ్లు పెట్టుకున్నారు. మూడు నెలల్లో శివశంకర్ అనే రైతు 6 బోర్లు, సత్యమ్మ 4 బోర్లు, నర్సింహ 3 బోర్లు, జంకు 9 బోర్లు, లక్ష్మి 6 బోర్లు, విజయ 4 బోర్లు వేసినా నీళ్లు పడలేదని వివరించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మీడియా తో మాట్లాడుతూ రైతుల బాధలను చూస్తుంటే గుండె కదిలిపోతోంది. నీటి నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్ల వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. ఒక్కోరైతు నాలుగైదు బోర్లు వేసి అప్పుల పాలయ్యారు. గోదావరి నదిలో నీళ్లు ఉన్నప్పటీ ప్రభుత్వం రైతులకు అందించలేక చేతులెత్తేసింది. ఆరు గ్యారంటీల్లో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదు. రైతులను, రైతు కూలీలను, కౌలు రైతులను మోసం చేసింది. ఎన్నికల ముందు రైతులకు అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొండిచేయి చూపింది. డిసెంబర్ 9న 2 లక్షల మాఫీ చేస్తామని హామీ ఇచ్చి వంద రోజులు దాటినా నెరవేర్చలేదు. రైతుబంధు కింద 15 వేలు ఇస్తామని మోసం చేసింద్రు. గతంలో మేమిచ్చిన పది వేలు కూడా ఇవ్వడం లేదు. కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇస్తామని మోసం చేసింద్రు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాలువకు పుష్కలంగా

నీళ్లు వచ్చినయి. రైతులు రెండు పంటలు పండించుకుని సంతోషంగా ఉండేవారు. బంగారు పంటలు పండేవి. కాంగ్రెస్ వచ్చాక నీళ్లు లేవు, కరెంటు లేదు. మోటార్లు కాలిపోతున్నయి. ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతున్నయి. కేసీఆర్ రైతు బిడ్డ కనుక రైతుల కోసం తండ్లాడిండు. సకాలంలో ఎరువులు, విత్తనాలు, కరెంటు, నీళ్లు ఇప్పించిండు. రైతుబంధు, రైతు బీమాతో రైతులకు ఆదుకున్నడు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. వడగండ్ల వానలో లక్షలాది ఎకరాల్లో పంటనష్టం జరిగింది. అయినా ఈ ముఖ్యమంత్రికి, మంత్రులకు ఏమాత్రం పట్టడం లేదు. 180 మంది రైతులు చనిపోతే ఒక్క మంత్రి కూడా ఒక్క రైతు కుటుంబాన్ని పరామర్శించిన పాపాన పోలేదు. ముఖ్యమంత్రి మా ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడానికి వాళ్లింటికి వెళు తున్నాడు. రైతులు చచ్చిపోతుంటే మాత్రం పరామర్శించడానికి వెళ్లడం లేదు. ధైర్యం చెప్పడం లేదు. పొలాలను కాపాడి నీళ్లివ్వమంటే చీమ కుట్టినట్టయినా లేదు. కేసీఆర్ హయాంలో ఎక్కడా ఈ పరిస్థితి కనిపించలేదు. ఈ కాంగ్రెస్ హయాంలో ఊరికి వంద బోర్లు వేస్తున్నరు. గేట్లు తెరవాల్సింది రాజకీయ పార్టీల కోసం కాదు. రైతు కోసం గేట్లు తెరువు. సీఎం, మంత్రులు హైదరాబాద్‌లో రాజకీయాలు మాని వ్యవసాయ క్షేత్రాలకు వచ్చి రైతులకు ఆత్మవిశ్వాసం కల్పించండి. నీళ్లందించడం విఫలమైన ప్రభుత్వం రైతుకు వెంటనే ఎకరానికి 25 వేల నష్ట పరిహారం చెల్లించాలి. దీనిపై తక్షణమే ప్రభుత్వం స్పందించకపోతే ఆత్మస్థైర్యం కోల్పోతారు. కాంగ్రెస్ హామీ ప్రకారం వచ్చని వడ్లకు 500 బోనస్ ఇచ్చి కొనాలని డిమాండ్ చేస్తున్నాం. బోనస్ ఇవ్వకుండా పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత కాంగ్రెస్‌కు లేదు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌కు వాళ్లు గుణపాఠం చెప్తారు. ప్రభుత్వం ఆదుకోకపోతే భారీ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతాం. అవసరమైతే రైతులతో చలో సెక్రటేరియట్ కు పిలుపునిస్తాం.



## శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు ఇంగ్లీష్ నోట్స్ ఆవిష్కరణ, ఉచిత పంపిణీ

కరీంనగర్ టౌన్, మార్చి 24( వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో సీనియర్ ఆంగ్ల అధ్యాపకుడిగా పనిచేస్తున్న “హమ్” వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తయారుచేసిన డిగ్రీ 6వ సెమిస్టర్ నోట్స్ ను కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ ఆవిష్కరించినట్లు సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిసిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలో 6వ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు ఈ నోట్స్ ఉపయోగపడుతుందని, సులభంగా అర్థం చేసుకొని పరీక్షలలో ఉత్తమ మార్కులు పొందుటకు దోహదం చేసే విధంగా ఈ నోట్స్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఆంగ్ల అధ్యాపకుడు ధనపురి సాగర్ మాట్లాడుతూ తమ సంస్థ పక్షాన ఈ నోట్స్ ను ఉచితంగా అందజేయడానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే దూర ప్రాంత విద్యార్థులు ఈ నోట్స్ ను ఉచితంగా పొందాలంటే 8885549467 నెంబర్ కు వాట్సాప్ ద్వారా కోరితే వారికి పిడిఎఫ్ రూపం లో పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏ సి ఓ బి.సంపత్ కుమార్, ఏవో బి.శ్రావణ్ కుమార్, డా గోపీ క్రిష్ణ, డా. ఆలీ ఖాన్, సి హెచ్. మోహన్ ప్రసాద్ ఆంగ్ల ఆధ్యాపకులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీస్ నియమ నిబంధనలు పాటించాలి

### బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

మందమర్రి మార్చి 24 (వాయిస్ టుడే) రాబోయే లోక సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ అన్నారు. మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా సద్వినియోగం చేసుకునే విధంగా మందమర్రి పోలీస్ స్టేషన్ సిబ్బంది కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి మాట్లాడుతూ ప్రజలందరూ ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీస్ నియమ నిబంధనలు సూచనలు పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సి.ఐ శశిధర్ రెడ్డి సర్కిల్ ఎస్సైలు రాజశేఖర్, ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్, 100 కేంద్ర బలగాలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కోసం ఆర్డీవో రామ్మూర్తి అధ్వర్యంలో 5K రన్

హుస్నాబాద్ : ఎన్నికల కమిషన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కోసం ఆర్డీవో రామ్మూర్తి అధ్వర్యంలో 5k రన్‌ను నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఓటు హక్కు వినియోగం పై ప్రతిజ్ఞ చేయించారు. అవగాహన పరుగులో పాల్గొన్న వారికి పండ్లను పంపిణీ చేశారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటర్లను చైతన్యపరచడానికి పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా హుస్నాబాద్ లో 5 కే రన్ నిర్వహించడం జరిగిందని ఆర్డీవో రామ్మూర్తి తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుతంగా ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.





## ఓబీసీల సంక్షేమానికి బీజేపీ కృషి

మక్తల్ మార్చ్ 24 వాయిస్ టుడే ప్రతినిధి: రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి, మహబూబ్నగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ శంకరోల్ల రవికుమార్ ఆధ్వర్యంలో ఓబీసీ సామాజిక సమ్మేళనం మక్తల్ టౌన్ ఏఆర్ఎం గార్డెన్స్ లో ఘనంగా జరిగింది.. అధిక సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య , ప్రత్యేక ఆహ్వానితులుగా ఓబీసీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప , ఓబీసీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి వడ్డే శ్రీరామ్ , కార్యదర్శి మల్లేష్ మిగతా నాయకులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.. రాబోయే ఎలక్షన్లలో బిజెపికి ఓటు వేసి మోడీ ని ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని చెప్పారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేసినందుకు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మల్లేశ్, కుర్వ లింగం, మంజునాథ్, విజయ్ క్రిష్ణ, రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.